



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 20 నవంబర్ 2025 పేజీలు 8


### రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా

# ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం..


- 24 గంటల్లోనే రైతు ఖాతాలకు ధాన్యం కొనుగోలు నగదు జమ
- రైతు సేవ కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందండి
- జిల్లాలో 7.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**ఉయ్యూరు మేజర్ న్యూస్ :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి బస్తా కొనుగోలు చేస్తామని, ఎలాంటి దిగులు అవసరం లేదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం ఉదయం ఆయన ఉయ్యూరు మండలంలో పర్యటించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, ఎండి ఎస్ డిల్లీరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడె ప్రసాద్ తదితరులతో కలిసి మండలంలోని గండిగుంట-2 రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. కేంద్రంలో ధాన్యం కొనుగోలు సాంకేతిక సిబ్బందితో మాట్లాడి అందుబాటులో ఉన్న గోనె సంచులు, రవాణా వాహనాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సతీష్ కుమార్ పొలంలో పండించిన ఎంటియు 1262 రకం ధాన్యం తేమ శాతాన్ని మంత్రి సమక్షంలో పరీక్షించగా 15.9 శాతం వచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 శాతం ఉండాలని, అంతకుమించి తేమశాతం ఉన్న ధాన్యాన్ని రైతుకు సమ్మతమైతే ఒక శాతానికి ఒక కేజీ చొప్పున మినహాయింపు చేస్తున్నట్లు వివరించారు. అక్కడికి చేరుకున్న రైతులతో మంత్రి ముఖాముఖి మాట్లాడి ధాన్యం సేకరణలో వారికున్న సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం

2 లో

# అన్నదాతకు అండగా కూటమి



- వ్యవసాయంలో సాంకేతికతకు పెద్దపీట
- సాగుకు చేయూతగా అన్నదాత సుఖీభవ
- కృష్ణాజిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుబాష్

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** రైతులను ఆదుకునేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుబాష్ తెలిపారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో వ్యవసాయశాఖ అధ్వర్యంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండవ విడత నిధులను

2

# ఊరూరా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పండగ




### రైతును రాజును చేసే బాధ్యత

# కూటమి ప్రభుత్వానిది

- హామీ మేరకు అన్నదాత సుఖీభవతో రూ.20 వేలు ఇస్తున్నాం
- భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా మారుద్దాం
- అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ చెక్కుల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రైతును రాజుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని మాచవరం మార్కెట్ యార్డు వద్ద నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ చెక్కులను రైతులకు పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన పలు పంటలను పరిశీలించారు. ఎ పి సీ ఎన్ ఎఫ్, ఆర్ వై ఎస్ ఎస్ సహకారంతో బొర్రపోతుపాలెం వాస్తవ్యురాలు కొక్కా ప్రభావతి పండించిన వేరుశనగ పంటను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చామని, ఆ మేరకు ప్రతి క్షణం రైతులకు తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పంట కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్న ఘనత

మిగతా 2లో...

### కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం

2



# అన్నదాతలకు రూ.19.91 కోట్లు జమ

సహజ పద్ధతిలో వ్యవసాయంపై దృష్టి పెట్టండి

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



వివరాలు 7లో






## రైతును రాజును చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది

(మొదటిపేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వానిదే. డ్రిప్ ఇరిగేషన్, జీరో బడ్జెట్ ఫార్మింగ్ వంటి వ్యవసాయ పద్ధతుల్ని కూడా ప్రోత్సహిస్తున్నాం. మచిలీపట్నం నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ ద్వారా 7526 మంది రైతులకు రూ.3.76 కోట్లు, పీఎం కిసాన్ ద్వారా 7217 మంది రైతులకు రూ.1.44 కోట్లు చొప్పున మొత్తంగా రూ.5.21 కోట్లు జమ చేశాం. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకోవడానికి మొన్నటి మొంథా తుపాను పరిహారం ప్రకటనే ప్రత్యక్ష నిదర్శనం. తుపాను సమయంలో ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు మేము సాయ శక్తులా ప్రయత్నించాం. తుపాను ప్రభావిత కుటుంబానికి రూ.3000 చొప్పున ఆర్థిక సాయం అందించాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో మేము ప్రజల్లోనే ఉండి అండగా నిలిచాం. మన నియోజకవర్గంలో 11వేల ఎకరాల్లో పంట నష్టపోయిందని గుర్తించి, ఎకరాకు రూ.10 వేల చొప్పున రూ.11.42 కోట్లు నష్టపరిహారం ఇవ్వబోతున్నాం.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు. విశాఖలో జరిగిన పెట్టుబడి సదస్సులో సుమారు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చారు. అది చంద్రబాబు బ్రాండ్. ఒకప్పుడు అనంతపురంకు కియాను తీసుకొస్తే.. గతంలో ఎకరం లక్ష ఉన్న ప్రాంతంలో ఇప్పుడు కోటికి పెరిగిపోయింది. మళ్లీ ఏపీకి పెట్టుబడులు తీసుకురావడానికి చంద్రబాబు నాయుడు అనేక రకాలుగా ప్రయత్నించారు. 25 రకాల పాలసీలు తీసుకొచ్చారు. పరిశ్రమలకు అనుమతుల గురించి స్పష్టంగా వివరించడంతో గూగుల్ లాంటి కంపెనీ రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏపీకి వచ్చింది. ఐటీని తీసుకొచ్చి మన యువతకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారు. అటువంటి నాయకుడి అడుగుజాడల్లో నడవడం మన అదృష్టం.ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. హామీ మేరకు పెన్షన్లను తొలి నెలలోనే రూ.4000కు పెంచాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలన్నీ పక్కాగా అమలు చేసి చూపించాం. ఈ రోజు అన్నదాతసుఖీభవ పథకం కింద 48 లక్షల మంది రైతులకు రూ.7 వేల చొప్పున రెండో విడత జమ చేశాం. గుంతలు లేని రోడ్లు సాకారం చేసి చూపించాం. ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని కష్టాలున్నా చంద్రబాబు నాయుడు క్షణక్షణం రాష్ట్ర అభివృద్ధికి తాపత్రయపడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)



ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ పారదర్శకంగా చేపడుతూ రైతులకు అండగా ఉన్నామని అన్నారు. రైతు సేవ కేంద్రాల (ఆర్ఎస్కే) ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మద్దతు ధర ఇచ్చి 24 గంటల్లోపే రైతు ఖాతాలకు నగదు జమ చేస్తున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే నేటికి 2 వేల శాతంతో అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వాతావరణ మార్పులకు రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆర్ఎస్కే ల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు. జిల్లాలో ఎక్కడా కూడా గోనె సంచుల కొరత, రవాణా వాహనాల ఇబ్బందులు లేకుండా గత సంవత్సరపు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6.52 కోట్ల గోనె సంచులు ఆర్ఎస్కే ల ద్వారా రైతుల కల్లాల వద్దకే చేరుస్తున్నామన్నారు. రైతులకు గత సంవత్సరం 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందించామని, అయితే ప్రస్తుతం పూర్తిగా ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో ఈ నెలాఖరుకల్లా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, డిసెంబరులో 7.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేయనున్నామని తెలిపారు. జిల్లాలో 99 శాతం ఈ-పంట పూర్తి చేశామని, కౌలు రైతులకు గంటల వ్యవధిలోనే ధాన్యం కొనుగోలు నగదు జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వాతావరణ మార్పుల సమయంలో ప్రభుత్వ సూచనలను పాటిస్తూ పంటను సురక్షితంగా కాపాడుకునేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 190 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, వాటి ద్వారా నిన్న మంగళవారం వరకు 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఆర్ఎస్కే లలో నాణ్యమైన గోనె సంచులు, రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి సమస్యలు ఇబ్బందులు ఉన్నా ఆర్ఎస్కే లలోని సిబ్బందిని సంప్రదించి సహాయం పొందాలని రైతులకు సూచించారు. వరి కోత యంత్రం మళ్ళీ రాదనే ఆందోళనలో, పరిపక్వానికి రాని వరి పంటను ముందుగానే కోసి నష్టపోవద్దని, అవసరమైనప్పుడు వరి కోత యంత్రాన్ని పంపించి కోత కోయిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పౌరసరఫరాలు సంస్థ జిఎం టి శివరామ్ ప్రసాద్, డీఎస్ఓ జీ మోహన్ రావు, ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, జిల్లా సహకార అధికారి చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దారు సురేష్, మండల వ్యవసాయ అధికారి నిస్సీ గ్రేస్, స్థానిక కూటమి నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## అన్నదాతకు అండగా కూటమి

(మొదటిపేజీ తరువాయి)



ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, కలెక్టర్ డి.కె. బాలాజీలతో కలిసి బుధవారం రైతులకు చెక్కు అందజేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6వేలకు తోడుగా రాష్ట్రప్రభుత్వం రూ.14 వేలు కలిపి ఏడాదికి మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అందజేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన రోజునే రాష్ట్రప్రభుత్వం కూడా విడుదల చేసి రైతులకు అండగా ఉండేలా పెట్టుబడి సాయం అందిచడం జరుగున్నదన్నారు. రైతులకు సాగులో ఆర్థిక ఇబ్బందుల దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని వరి పంట కోత దశలో ఉన్నందున సాగుకు చేయూతగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులు అవసరానికి అక్కరకు వసాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.13,500 మాత్రమే ఇస్తే అన్నదాతలకు అండగా ఉండాలని కూటమి ప్రభుత్వం రూ.20వేలు ఇస్తుందని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గతంలో కృష్ణాజిల్లా ఆర్థిక పరంగా ముందంజలో ఉంటే ఇప్పుడు అనంతపురం జిల్లా ముందంజలో ఉందని, దానికి కారణం వరి మాత్రమే సాగు చేస్తూ రసాయన ఎరువులు ఎక్కువగా వాడటం వల్లేనని కలెక్టర్ బాలాజీ అన్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్పామ్ తో పాటు ప్రకృతి వ్యవసాయం చేయాల్సిన బాధ్యత ప్రతి రైతుపైనా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుంటూ కృష్ణాజిల్లాను మళ్లీ అగ్రపధాన నెలబెట్టాల్సిన బాధ్యత రైతులదేనన్నారు. ముఖ్యంగా మెట్ట, మాగాణి కలిసి ఉన్న బాపులపాడు మండలంలో రైతులు ఉద్యానవనపంటలతో పాటు ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎడీఎ సునీల్, కె.శ్రీనివాస్, డీడీఎ జ్యోతిరమణి, ఎఓ రంగనాధ్బాబు, రమేష్, శివప్రసాద్, ఉద్యానవనశాఖ జిల్లా ఉద్యానవనశాఖ అధికారి జె.జ్యోతి, హెచ్ఎ జోసఫ్, ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం, ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ఎన్ఎల్సీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ జోగేశ్వరరావు, బీజెపీ నాయకుడు కుమారస్వామి, జనసేన నియోజకర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్బాబు, టీడీపీ నాయకులు దయాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయికళ్యాణి,చిరుమామిళ్ల సూర్యం,ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ,సర్పంచ్ పిల్లా అనిత తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఊరూరా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పండగ



**జగ్గయ్యపేట, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే లక్ష్యంగా ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తోందని.. రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు.

బుధవారం జగ్గయ్యపేట మండలం, బండిపాలెంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం 2025-26కు సంబంధించి రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ. 7వేలు జమ కాగా, ఇప్పుడు రెండోవిడతలో మరో రూ. 7 వేలు చొప్పున మొత్తం 1,18,629 మంది రైతుల ఖాతాల్లో రూ. 79.72 కోట్లు జమచేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన కలెక్టర్ లక్ష్మీశ ప్రజాప్రతినిధులతో కలిసి మెగా చెక్‌ను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రాథమిక రంగాల్లో ప్రగతి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు కీలకమని... వ్యవసాయ, అనుబంధ రంగాల ద్వారా మెరుగైన ఆదాయాలు రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఉద్యాన పంటలకు కూడా ప్రాధాన్యమివ్వాలని.. ఈ పంటల వల్ల అధిక ఆదాయాలు పొందొచ్చన్నారు. తలసరి ఆదాయం, జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ), జీవీఏల్లో వృద్ధి లక్ష్యంగా వినూత్న ఆలోచనలతో సాగు కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరముందన్నారు. డ్రోన్లను, జీవ ఎరువులను ఉపయోగించుకోవడం, ప్రకృతి సాగును అనుసరించడం, పశు పోషణ తదితరాల ద్వారా లభించే ఆర్థిక చేయూతతో రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. సాంకేతికతను కూడా పంటల సాగుకు అందిపుచ్చుకోవాలని సూచించారు.

### సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేయూత

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

సాగును లాభసాటిగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతలకు చేయూతనిస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేలా రైతులు సేంద్రియ వ్యవసాయానికి, యాంత్రీకరణకు చేరువకావాలన్నారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడొద్దని.. ప్రకృతి సేద్యంతో బహుళ ప్రయోజనాలున్నాయన్నారు. పశు పోషణ, జీవాల పోషణ వల్ల అదనపు ఆదాయాలను పొందొచ్చని సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగును చేపట్టాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ అనేది కరువు



పరిస్థితుల నుంచి గట్టెక్కిస్తుందని.. అందువల్ల రైతులు తమ పొలాల్లో పంట కుంటలను ఏర్పాటు చేసుకోవాలని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సూచించారు.

కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ రైతుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. విపత్తుల సమయంలోనూ రైతులకు ఇబ్బంది లేకుండా ఆదుకుంటోందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ సేద్య విధానాలను అనుసరించడం ద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లోనూ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమాలు సందడిగా సాగాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆర్‌డీవోలు.. ప్రజాప్రతినిధులతో కలిసి వివిధ ప్రాంతాల్లో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడీ సి.భవాణీ, పీఏసీఎస్ ల ఛైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం నవంబర్ 19న జరుపుకునే అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా పురుషుల శారీరక, మానసిక ఆరోగ్యం, సామాజిక బాధ్యతలు, సేవలను గుర్తుచేసుకునే ముఖ్యమైన రోజు.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ డా. పి.యుగంధర్ ఆరోగ్య శాఖ సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణ, ఒత్తిడి నిర్వహణ,సంతులిత జీవన శైలి ప్రాముఖ్యతపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు . వైద్య ఆరోగ్య రంగంలో పనిచేసే సిబ్బంది అధిక ఒత్తిడి, దీర్ఘ పని గంటలు, బాధ్యతాయుతమైన పని స్వభావం కారణంగా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరం అని, రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించుకోవాలి.మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఒత్తిడి నిర్వహణ పద్ధతులు యోగా, ధ్యానం అనుసరించాలి.పని వ్యక్తిగత జీవన సమతుల్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి. శారీరక వ్యాయామం, సమతుల్య ఆహారాన్ని అలవాటు చేసుకోవాలి అని సూచించారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పురుషుల ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో భాగంగా పురుషుల కోసం ప్రత్యేకంగా ఒరల్ హెల్త్ చెక్-అప్, అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నోటి ఆరోగ్యం, దంత సమస్యల ముందస్తు గుర్తింపు, పొగాకు వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, రోజువారీ డెంటల్ కేర్ విధానాలు గురించి నిపుణులు వివరించారు.పురుషులు కుటుంబం, సమాజం, వ్యవస్థల్లో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వారి ఆరోగ్యం, సంక్షేమం పట్ల శ్రద్ధ చూపడం అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా ముఖ్యంగా డాక్టర్ పీ.యుగంధర్ పేర్కొన్నారు.

## బుజ్జి పోరాట పటిమ గల వ్యక్తి

### పోలీస్ డి.జీ. సునీల్ కుమార్



**మొవ్వ మేజర్ న్యూస్ :** పూరిగుడిసెలో ఆర్థిక విప్లవం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మదిరి రాంబాబు తండ్రి మదిరి. వెంకటేశ్వరరావు (బుజ్జి) ఎంతో పోరాటపటిమ నాయకత్వ లక్షణాలు గల వ్యక్తని పోలీస్ డి.జి, ఎయిమ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పి. వి. సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన మొవ్వ శివారు అంబేద్కర్ నగర్‌లో మదిరి వెంకటేశ్వరరావు(బుజ్జి) సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చైతన్యవంతమైన ఈ మొవ్వ గ్రామంలో బుజ్జి లాంటి సేవా దృక్పథం కలిగిన వ్యక్తులు జన్మించటం ఎంతో గర్వకారణమన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సునీల్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బౌద్ధ గురువు బంతిజ బౌద్ధమత సాంప్రదాయంతో కా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై చైతన్య మురళి, దళిత నాయకులు పంతగాని రమేష్, పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు



## వరి పంట పరిశీలన

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం స్థానిక చల్లపల్లి మండలం పుచ్చగడ్డ, వక్కలగడ్డ గ్రామాలలో కోత చేపట్టిన వరి పంట ఉత్పత్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ డి. సుధా రాణి మాట్లాడుతూ మొంథా తుపాను, పూత సమయంలో కురిసిన అకాల వర్షాలకు వరిలో మాని పండు తెగులు అధికంగా ఆశించిందని రైతులకు తెలియచేశారు. వరి తర్వాత వేసుకునే మినుము పంట సాగుకు మంచి విత్తనాన్ని ఎన్నుకోవాలని, విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని రైతులకు సూచించారు. కాండం గజ్జి తెగులు యాజమాన్యంకై ట్రైకోడెర్మా విరిడి 10 గ్రా కిలో విత్తనానికి చొప్పున కలుపుకుని విత్తనశుద్ధి చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, రైతులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పురుషుల దినోత్సవ శుభాకాంక్షలు

**నాగాయలంక నవంబర్ 19 మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా సోర్లగొంది ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి శుభాకాంక్షలు తెలియజేశారు దుఃఖాన్ని తమలో దాచుకుని పైకి నవ్వుతూ నవ్విస్తూ కొనబానికి వెన్నుముకల ఉండి పోషించేది పురుషుడు అని తెలియజేసినారు కుటుంబ సంతోషమే తమ సంతోషమని త్యాగం బాధ్యత సంరక్షణ అనే పదాలకు మారుపేరుగా జీవితాన్ని కొనసాగించేవారు పురుషులేనని తెలియజేసినారు తమ మితముగా బ్రతుకుతూ కుటుంబాన్ని అమితంగా ప్రేమించేవాడు పురుషుడేనని తెలియజేసినారు విరాట్మరుడుగా జీవిస్తూ తన కుటుంబానికి ఆడంబరాన్ని ఇచ్చేవాడు పురుషుడేనని ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ 60 సంవత్సరములు దాటిన తరువాత పురుషుల్లో వచ్చే సమస్యలను గురించి తెలియజేసినారు. పురుషులలో వచ్చే ప్రోస్టోటైటిస్ సమస్య వలన ఎక్కువసార్లు మూత్ర విసర్జనకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని దీని మూలంగా రాత్రి వేళల యందు నిద్ర భంగం వాటిల్లుతుందని నాలుగు ఐదు మార్లు కంటే కూడా ఎక్కువ మార్లు నిద్రలో నుంచి లేచి మూత్ర విసర్జనకు వెళ్లే పరిస్థితులు ఏర్పడతాయని మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ తెలియజేశారు వలన యూరినరి బ్లాడర్ లో ఇన్ఫెక్షన్లు వస్తాయని కొన్ని సందర్భాల్లో మూత్రం కూడా రానటువంటి పరిస్థితులు ఏర్పడుతాయని ఆయన అన్నారు రోజు ఎక్కువ మార్లు మూత్ర విసర్జనకు వెళ్లేవారు వెంటనేను యూరాలజిస్ట్ ను సంప్రదించాలని తెలియజేసినారు స్కానింగ్ చేయించుకుని వైద్యులు సహా మేరకు మందులు వాడటం లేదా శాస్త్ర చికిత్సలు చేయించుకోవాలని తెలియజేసి పని భారం మానసిక ఒత్తిడి వంటి కారణాలవల్ల అనేక మంది పురుషులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలియజేసినారు హై పవర్ టెన్షన్ బ్రెయిన్ స్ట్రోక్ హార్ట్ ఎటాక్ వంటి సమస్యలు



పురుషులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి వలన అధిక మవుతాయని తెలియజేసినారు మద్యపానం ధుమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం వలన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబానికి వెన్నుము కులా ఉండాలని హితవు పలికారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని ఆరోగ్యం ఉంటేనే కుటుంబాన్ని ఆదరించగలమని అందుకోసం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మెటికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ కొడాలి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యశాల హెల్త్ విజిటర్ ఏ దుర్గ ఫార్మసిస్ట్ వెంకటేశ్వర ల్యాబ్ టెక్నీషియన్ వల్లభుని నాగపుష్ప ఏఎన్ఎం దుప్పాటి లావణ్య ఆసియా కార్యకర్తలు టి.ఎల్ భానుప్రియ బి వెంకటేశ్వరమ్మ వైద్యస్వాల స్వచ్ఛంద సహకారి తమ్ము నాగరాజు ఎఫ్ ఎన్ ఓ ఎల్ రమాదేవి వాచ్మెన్ జై లలిత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.

## గన్నవరంలో బాల గంగాధర్ తిలక్‌కి వంశీ నివాళి..



**గన్నవరం, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** గన్నవరం గ్రామానికి చెందిన కంగర్ల బాల గంగాధర్ తిలక్ ఇటీవల మృతి చెందగా, గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## కన్నుల పండుగగా సహస్ర దీపాలంకరణ



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భూషణగుళ్ళ గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో పురస్కరించుకుని సహస్ర దీపాలంకరణ, కోటి వత్తుల కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చారు. దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మండవ రామకోటేశ్వరరావు దం పతుల అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. గ్రామస్తుల ఐక్యత, భక్తి భావములతో ప్రజలలో ఆధ్యాత్మిక పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాలు సాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, పామర్రు అసెంబ్లీ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి సంపంగి శ్రీకాంత్, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో ఆరవరోజు బుధవారం ఇం దిరాగాంధీ జయంతి, మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చప్పిడి సమీర, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారతదేశాన్ని ఒక బలమైన దేశంగా తీర్చిదిద్దడంలో ఇందిరాగాంధీ పాత్ర వెలకట్టలేనిదని, మహిళలకు ఎంతో ఆదర్శప్రాయమైన నాయకురాలు అని వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం గ్రంథపాలకురాలు యం.వి.యస్.లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు నిర్వహించగా, సర్పంచ్ సమీర, ఈశ్వరి కుమారి, పునుకొల్లు లక్ష్మిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవి ప్రసన్న, జయలక్ష్మి, పాలడుగు గణేష్, పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో...

## సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించండి



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు లోని నందమూరి తారక రామారావు ప్రయాణ ప్రాంగణము (ఆర్టీసీ బస్టాండ్) పునఃనిర్మాణంలో భాగంగా ఆర్టీసీ అధికారులతో కలసి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయన బస్టాండ్ లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. అలాగే బస్టాండ్ ప్రాంగణంలో డ్రైనేజీ సమస్య ఉందని దాన్ని పూర్తిస్థాయిలో పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నందమూరి తారక రామారావు పేరుతో ఉన్న ప్రధాన ద్వారం వద్ద ఆకర్షణీయమైన ఆర్చిని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. అలాగే బస్టాండ్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ముగిసిన పద్య నాటక సంరంభం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక బచ్చుపేట మహతి లలిత కళావేదికలో నిర్వహిస్తున్న పద్య నాటక సంరంభం మంగళవారంతో ముగిసింది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విజయవాడ శ్రీ శారద కళానికేతన్ రెండు రోజుల పద్య నాటక సంరంభం ఏర్పాటు చేసింది మొదటి రోజైన సోమవారం బాలనాగమ్మ చింతామణి నాటకాలలోని దృశ్యాలు ప్రదర్శించారు. బాలనాగమ్మ నాటకంలో మాయల ఫకీరుగా నంది అవార్డు గ్రహీత బోలెం రామారావు సంగుగా కొంగ మేడ విజయ అద్భుతమైన నటన కౌశలాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు చింతామణి నాటకంలో భవాని శంకరం పాత్రను గ్రహీత ముత్యాల ఏసుబాబు చింతామణి పాత్రను సీనియర్ నటీమణి సాంబశిరి పోషించి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. మంగళవారం సత్య హరిశ్చంద్ర నాటకంలోని వారణాసి ఘట్టాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హరిచంద్రగా పద్య నాటక గాన కళా రత్న ముత్యాల ఏసుబాబు, చంద్రమతిగా రాణి, నక్షత్రకుడి గా నాంచారయ్య, హార్మోనియం రాజబాబు,తబలా సహకారం మరియన్న అందించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజబాబు, కార్యక్రమం నిర్వహణ దశిక రమేష్,కోశాధికారి అనిల్ చక్రవర్తి,ఉపాధ్యక్షుడు టి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల సంక్షేమంపై దృష్టి సారించాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పశువుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్ సి హెచ్ నరసింహులు అన్నారు. బుధవారం బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పివి ఫణికుమార్ ను పశుసంవర్ధక అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నరసింహులు మాట్లాడుతూ వర్షం వస్తే ముంపుకు గురయ్యే పశువుల ఆసుపత్రి ప్రాంగణాన్ని ఫణి కుమార్ మెరక చేయించారన్నారు. మచిలీపట్నంలో జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయన్ని, ఫణి కుమార్ తనకు ఉన్న పరిచయాలతో మరింత అభివృద్ధి చేయాలని కోరారు.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, 45 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.వి.ఫణి కుమార్ మాట్లాడుతూ.మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో పశువుల ఆసుపత్రిని మెరక చేయించడం జరిగిందని, మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి పశువుల ఆసుపత్రిలోగల ఇబ్బందులను తీసుకువెళ్లి, పశువుల ఆస్పత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పశుసంవర్ధక అధికారులకు ఫణి కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, నాగభూషణ బాబు,అసిస్టెంట్ డైరెక్టర్, రాధాకృష్ణమూర్తి, రాష్ట్ర జంతు సంరక్షణ మండలి సభ్యులు,అక్కినేని విజయ్ కుమార్ పాల్గొన్నారు.

### అమరావతి శాస్త్రీయ నాట్యచారుల సంఘం ఆధ్వర్యంలో

## నటరాజుకు నృత్య నీరాజనం



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** పవిత్ర కార్తీక మాసం సందర్భమున అమారావతి శాస్త్రీయ నాట్యచారుల సంఘం నిర్వహించిన నటరాజుకు నృత్య నీరాజనం శివోహం కార్యక్రమం మంగళవారం శ్రీ సీతా రామ కళ్యాణ మండపం,శ్రీ కాళీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం, విజయవాడలో ఘనంగా జరిగింది. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో 70 మందికి పైగా కళాకారులు పాల్గొని భక్తి, సాంప్రదాయ, నృత్య ప్రదర్శనలు అందించారు. ఈ కార్యక్రమములో విజయవాడ శ్రీ లాస్య కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ దేవరకొండ చంద్రశేఖర్ శిష్యురాలు అయిన మండడపు నాగ మనోజ్ఞ పార్వతి దేవిగా ప్రదర్శించిన కూచిపూడి నృత్యం శివ స్తుతి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆమె లయ, భావభినయాలు అందరినీ మెప్పించాయి.కార్తీక మాసంలో చిన్నారుల కళాత్మక ప్రతిభను ప్రోత్సహించడం మంచి ఆనందదాయకమని తల్లిదండ్రులు, ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు.

# రైతులతో మంత్రి నాదెండ్ల మాట- మంతి





### ధాన్యం దిగుబడులు, అమ్మకాలలో సమస్యలు ఉన్నాయా ?

### వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తాడంకి జాతీయ రహదారిపై రైతులతో మాట - మంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం దిగుబడులు ఎలా ఉన్నాయి, అలాగే అమ్మకాలలో సమస్యలు ఉన్నాయా అంటూ రైతులను అడిగి తెలుసుకున్నారు. మోంథా తుఫాను కారణంగా ఆశించిన స్థాయిలో దిగుబడులు రాలేదని, అయినప్పటికీ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రస్తుతం ఇబ్బందులు లేవని రైతులు తెలిపారు. పూర్తిస్థాయి ధరను ఇవ్వడం లేదని రైతులు ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన ధాన్యమును పరిశీలించి తేమ శాతం తగ్గితే పూర్తిస్థాయిలో మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం యంత్రాలతో కోయడం వల్ల తేమ శాతం ఎక్కువగా ఉంటుందని రైతులు ధాన్యం ఆరబెట్టి తేమశాతం తగ్గాక విక్రయిస్తే పూర్తి స్థాయిలో మద్దతు ధర అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, జనసేన పార్టీ పమిడిముక్కల, పామర్రు, తోట్లవల్లూరు మండలాల అధ్యక్షులు సనక కిరణ్, గుంప గంగాధరరావు, శనివారపు కృష్ణ సుమన్, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, జనసేన నాయకులు నూశెట్టి పవన్, కొప్పరాతి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 2.36 లక్షల టన్నుల ధాన్యం సేకరణ





**పెడన, మేజర్ న్యూస్ :** గత ఏడాదితో పోలిస్తే 36% అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, పాస్టర్ వ్యాప్తంగా ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిటన్ను ధాన్యం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి నియోజకవర్గంలోని గూడూరు-పెడన ప్రాంతాల్లో ఆరబోసిన ధాన్యం పురాసులను బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ఇది గత ఏడాదితో పోలిస్తే 36% అధికం. రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడానికి 16 వేల మంది సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు అని వివరించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 32,793 మంది రైతులు, 6,600 మంది కౌలు రైతుల నుంచి ధాన్యం సేకరించి, వారి ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.560 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు 6.34 కోట్ల గన్నీ సంచులు సిద్ధం చేసి ఉంచినట్లు తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర హామీ ఇచ్చే దిశగా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది అని మంత్రి స్పష్టం చేశారు. తరువాత స్థానిక అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించిన మంత్రి, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

# యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాల పెంపు



**గన్నవరం, నవంబర్ 19, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సమీపంలోని మామిడితోటల్లో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువత స్వంత గ్రామాలకు దూరంగా పట్టణాల్లో చాలీచాలని వేతనంతో జీవిస్తున్నారని అలాంటి వారికి స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే వారి కుటుంబాలు బాగుపడటంతో పాటు, గ్రామాలు సైతం అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గన్నవరం నియోజకవర్గంలో రెండు పారిశ్రామిక వాడలు ఉండగా ఈ రెండిటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకట్రావ్ వివరించారు. వీరపనేనిగూడెంలో కొత్తగా 47 ఎకరాలను పారిశ్రామికవాడలో విలీనం చేసి 83 పరిశ్రమలు ఏర్పాటుకు భూములు కేటాయించినట్లు చెప్పారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో 170 మందికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయిందని మిగిలిన వారికి త్వరలోనే రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ రెండు పారిశ్రామిక వాడలను మరింత విస్తరించాలని యోచిస్తున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో పరిశ్రమలు స్థాపించడం వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. కార్తీక వన సమారాధనల్లో పాల్గొనటం ద్వారా ప్రజల్లో సమానత్వం, సోధరభావం పెంపొందుతుందని పేర్కొన్న ఆయన ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కార్యదర్శి బోడపాటి రవి, గన్నవరం ఇన్చార్జి సర్పంచ్ పాలడుగు శివరాంప్రసాద్ (నాని), ఎంపీటీసీ పడమట రంగారావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కాగితాల నాగరాజు, కార్యదర్శి షేక్ అమీర్, బిజెపి నాయకులు వెంకటకృష్ణ, టిడిపి నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, ధరావతు శివ నాగు నాయక్, తిరువీధి నరేష్ తదితరులు

# వీరాంజనేయ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే





పామర్రు మేజర్ న్యూస్ : పామర్రు గ్రామపంచాయతీ పరిధిలోని వీరాంజనేయ కాలనీలో వర్ల కుమార్ రాజా పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో రోడ్లపై నడిచేందుకు కూడా తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా తమ కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని, రోడ్లను తర్వాత వేసినా ఇబ్బంది లేదని మహిళలు ఆయనకు విన్నవించారు. స్థానిక కమ్యూనిటీ స్థలం లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాకాలంలో పూర్తిగా నీరు నిలబడి ఉంటుందని, ఈ కారణంగా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తాత్కాలికంగా సైడ్ డ్రైన్ల పూడికతీత పనులను చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి సలీం ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తాత్కాలికంగా సైడ్ డ్రైన్ లకు మరమ్మతులు చేపట్టామని, శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులకు హామీ ఇచ్చారు. అలాగే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 20 లక్షల రూపాయలతో ఒక సీసీ రోడ్డు ఏర్పాటు చేశామని, మిగిలిన రోడ్ల ఏర్పాటుకు కూడా నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని తెలిపారు. రానున్న వేసవి నాటికి ప్రధాన రహదారితో పాటు మరో మూడు రోడ్లను మంజూరు చేయిస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. అలాగే ఈ కాలనీలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని మహిళలు కోరగా అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కాలనీలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు పరిశుభ్ర వాతావరణ ఉండేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పలువురు పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# సఫాయి కర్మచారి వృత్తి దారులకు సబ్సిడీపై మురుగు శుద్ధి వాహనాలు

**ప్రతి వాహనం పై 14 లక్షల రూపాయల సబ్సిడీ**

**మిగిలిన రూ.17.5 లక్షలు ఋణంగా పొందే అవకాశం**

**ఉమ్మడి కృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు**



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఎన్ ఎస్ కే ఈ డీ సి పథకం ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల మంజూరుకు ఉమ్మడి కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి కృష్ణా జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్, మచిలీపట్నం కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి వాహన వ్యయం 31,67,326/- రూపాయలు అని, ఇందులో 14,16,831.50 రూపాయల సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. మిగిలిన 17,50,494.50 రూపాయల మొత్తాన్ని ఎన్ ఎస్ కే ఎఫ్ డి సీ ఋణంగా పొందవచ్చని తెలిపారు. ఎన్ ఎస్ కే ఎఫ్ డి సీ పథకం కింద 29-11-2023న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులముల ఆర్థిక సహకార సంఘం వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఉమ్మడి కృష్ణా జిల్లాకు మంజూరు చేసిన 3000 లీటర్ల సామర్థ్యం గల సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు తిరిగి కేటాయింపు కోసం అందుబాటులో ఉన్నాయని చెప్పారు.గతంలో లబ్ధిదారులుగా ఎంపికై, ఋణాన్ని చెల్లించడంలో విఫలమైన వారి వాహనాలను పథకం షరతుల మేరకు కొత్త అర్హులైన అభ్యర్థులకు మళ్లీ మంజూరు చేస్తామన్నారు. ఆసక్తి, అనుభవం, క్రింది అర్హతలు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు 30-11-2025 లోపు, నేరుగా కృష్ణా జిల్లా ఎస్. సి .కార్పొరేషన్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

**అర్హతలు :**

1. 5 మంది కలిసి ఒక గ్రూపుగా ఏర్పడవలెను.
2. గ్రూపులోని ప్రతి సభ్యుడు సఫాయి కర్మచారి వృత్తిదారు అయి ఉండాలి.
3. గ్రూపులో కనీసం ఒకరికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.
4. వాహనం విలువలో సబ్సిడీని మినహాయించి మిగిలిన ఋణాన్ని 72 నెలసరి వాయిదాలలో ఈ కార్యాలయానికి క్రమం తప్పకుండా చెల్లించవలెను. ఒక్కో వాయిదా రూ. 33,064/- గా నిర్ణయించబడింది.


ఇతర వివరాలకు 9652057244 నంబర్ ను సంప్రదించాలని చెప్పారు.



## డ్రాపౌట్స్ పై దృష్టి

మొవ్వ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలకు దీర్ఘకాలికంగా హాజరుకాని విద్యార్థుల పట్లజిల్లా విద్యా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగగానే మొవ్వ మండలంలో కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గైర్హాజరవుతున్న 8 మందివిద్యార్థులను పాఠశాలలో తిరిగి రప్పించేందుకు బుధవారం ఆ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి సూచనలతో సి.ఆర్.పి. తాతా సమర్పణరావు, రికార్డ్ అసిస్టెంట్ జె.సురేష్ కుమార్,రెడ్డి ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

# అన్నదాత సుఖీభవతో రైతులకు భరోసా



పెడన, మేజర్ న్యూస్ : రైతులు పండించే పంటకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాన సుఖీభవ పథకాన్ని ప్రధానమంత్రి కిసాన్ పథకాన్ని అమలు చేస్తుందని నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గూడూరు మండలం మల్లవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించే పంటకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం- పిఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాని ఇస్తుందని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, భూమి సాగు చేసుకునే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పిఎం కిసాన్ పథకం ద్వారా రూ. 6 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ ద్వారా పెడన నియోజకవర్గంలో 24,202 మంది రైతులకు గానూ 16 కోట్ల 3 లక్షలు నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మూడు విడతలలో రైతులకు రూ. 20 వేలు అందజేస్తుందని తెలిపారు. అన్నదాత కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెబుతూ,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. సంక్షేమం అభివృద్ధి పనులు చేపడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



పామర్రు మేజర్ న్యూస్ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పామర్రులోని శాఖా గ్రంథాలయంలో బుధవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు క్విజ్, డిబేట్, పరుగు పందెం పోటీలను నిర్వహించారు. అలాగే స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4,5 తరగతుల విద్యార్థులకు పరుగు పందెం పోటీలను నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎం. ఝాన్సీరాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 20వ తేదీ గురువారం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళలకు సత్కారం





పమిడిముక్కల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పమిడిముక్కల లోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచి ముళ్ళపూడి సునీత, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు బి.ఉష, అబ్దుల్ సలీమ్ ఉన్నీసా లను సత్కరించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీసస్ హై స్కూల్, అంగన్ వాడి కార్యకర్తలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సాలార్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చెక్కా మోహనరావు, అద్దేపల్లి ఏసోబు, పఠాన్ రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో రంగవల్లులు పోటీలు



మొవ్వ మేజర్ న్యూస్: కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మొవ్వ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58 వ జాతీయగ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు, బాలికలకు రంగవల్లులు పోటీలు నిర్వహించారు. మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో పీఎం శ్రీ శ్రీ మండవకనకయ్యజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థినులు పోటీలకు హాజరైనారు. ఆ పాఠశాల పి.డి ఎం. మనోహరి, గ్రంథాలయాధికారి టి. కృష్ణకుమారి పర్యవేక్షించారు. అలాగే పెదముత్తేవి, పెదసనగల్లు,కోసూరు, కాజ గ్రంథాలయాలలో వారోత్సవాలలో భాగంగా మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.

# ఘనంగా ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో నాటి ప్రతిపక్ష నేత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి చే "అపర దుర్గాదేవి గా పార్లమెంట్‌లో కీర్తించబడిన స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ" అని కొని యాడిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్భారత తొలి మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా " ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు బొర్రా కిరణ మాట్లాడుతూ దేశ సమైక్యతకు ప్రాణత్యాగం చేసిన ధీర వనిత ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ జిల్లాధ్యక్షుడు బొర్రా కిరణ్ అన్నారు. గరీబీ హఠావో నినాదంతో,బ్యాంకు లను జాతీయం చేసి పేదలకు అండగా నిలిచిన ఇందిరమ్మ సేవ లను ఎవరూ మరువలేరని అని అన్నారు.ఇందిరమ్మ పాలనలో సంక్షేమానికి సంస్క రణలు అమలుచేసి నాంది పలికారన్నారు.దేశ ప్రజలపైన ఇందిరాగాంధీకి వల్లమాలిన ప్రేమ ఉండేది. 'నా దేశం గొప్పది' అనే గర్వం ఆమెలో ప్రస్ఫుటంగా అగుపడేది.దేశం అభివృద్ధి బాటలో నడుస్తుంది అని ఉప్పొంగిపోయేవారు. దేశ గౌరవం కాపాడ్డంలో ఇందిర రాజీపడేవారు కాదు.దేశం బలంగా ఉంటేనే జాతికి గౌరవం ఆణిగట్టిగా నమ్మేవారు.ఎన్ని అడ్డంకులు పుట్టుకొచ్చినా ఆ దిశగా శ్రమించిదేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా, సాంకేతికంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం ఏదయినా వుంది అంటే, ఇందిరమ్మ కుటుంబమే అని ఈ సందర్భంగా బొర్రా కిరణ్ అన్నారు. ఈ రోజు అధికారం లో వున్న బీజేపీ ప్రధాని మోడీ పదవే ముఖ్యంగా ఉన్నారే తప్పా దేశం కోసం ఏమి చేసారో, మన దేశం కోసం ఏనాడైనా జైలు లో వున్నారా,ఏనాడైనా అరెస్ట్ అయ్యారా,ఏమి త్యాగాలు చేసారో ప్రజలకు చెప్పాలిసిన అవసరం ఉందని ఈ సందర్భంగా బొర్రా కిరణ్ అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా లకు పదవి కాంక్షే తప్ప దేశం కోసం, ప్రజల ఏ విధమైన ప్రేమ లేదని బొర్రా కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమం లో అక్కల ప్రసాద్,మాజీ మెంబర్ రాగాల రాము,పోతురాజు థామస్ పాల్, సగుర్తి సుధాకర్, యం లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువత పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచుకోవాలి



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలమర్రు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. గ్రంథాలయ రిటైర్డ్ ఉద్యోగి అవిర్నేని వెంకటేశ్వ రరావు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతను, దాని ఆవశ్యకతను ప్రస్తుత యువతకు దిశ నిర్దేశము చేసారు. ప్రస్తుత యువత పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. మంచి ఆలోచనతో మంచి అవకాశాలు అందుపుచ్చుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ నిర్వాహకులు జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ .లక్ష్మి, ఎం. రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాడు తండ్రి ప్రారంభోత్సవం - నేడు తనయుని శంకుస్థాపన





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నిర్మాణాన్ని అప్పటి హోమ్ శాఖ మంత్రిగా ఉన్న వసంత నాగే శ్వరరావు ది 13.12.1986న ప్రారంభించారు. నేడు అదే భవనానికి మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరావు కుమారులు, మైలవరం ఎమ్మెల్యే వసం త కృష్ణప్రసాదు 19.11.2025న శంకుస్థాపన గావించారు.ఈ బాలికల వ సతి సముదాయంలో దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఎంతో మంది పేద విద్యార్థినులు ఆశ్రయం పొంది విద్యను అభ్యసించారు. ఎంతో మంది పేద బాలికల ఉజ్వల భవితను తీర్చిదిద్దడానికి వేదికగా ఈ భవనం నిలిచింది. ఇ ప్పుడు 39 ఏళ్ల తర్వాత అదేచోట రూ.3 కోట్లను మంజూరు చేయించి మళ్ళీ మెరుగైన వసతులతో భవనాన్ని నిర్మించడానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసా దు సంకల్పించారు. దీనితో విద్యార్థినుల తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. థాంక్యూ ఎమ్మెల్యే సర్ అంటూ విద్యార్థినులు వారి అభిమానాన్ని చాటుకున్నారు.

## నిడమానూరు సర్పంచ్‌కి వల్లభనేని వంశీ పరామర్శ



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం వైయస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావుకి కాలు గాయం కారణంగా ఆపరేషన్ జరిగింది. గ్రామంలో పలువురు నేతలు ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఇంటికి వచ్చిన విషయం తెలిసిన వెంటనే వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు,సర్పంచ్ రంగా రావుకు అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పిన గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మేచినేని బాబు, ఓలుపల్లి రంగా, సిహెచ్ రామకృష్ణ,ప్రభు కాంత్, విజయవాడ రూరల్ సోషల్ మీడియా అధ్యక్షుడు పెనుబాక రాజేష్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వర రావు,గూడవర్తి ప్రభాకర్,ఎస్ కె ఆశ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గ్రంథాలయ శాఖలో రంగవల్లి పోటీలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీ య వారోత్సవాల్లో భాగంగా భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీగారి జయంతి సందర్భంగా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోయసుధా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. తదుపరి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుదా శ్రీనివాస్ మహిళలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బహుమతులు ప్రధాన ఉత్సవం చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు,, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబానికి జంపాల ఆర్థిక సాయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నంలో మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మందా అన్నపూర్ణ కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నపూర్ణ భర్త మందా రత్న కుమార్ కి సీతారామయ్య పంపిన 5వేల నగదును అందజేసిన స్థానిక తెదేపా నాయకులు కూచిపూడి దిలీప్ కుమార్, బొక్కినాల బెనర్జీ, నల్లమోతు సుందరం,కష్ట కాలంలో వారి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయాన్ని చేసి న ఎమ్మెల్యే క్రిష్ణ ప్రసాద్ కి, జంపాల సీతారామయ్య కి, వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి



**పెడన,మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ... పేద వర్గాలందరికీ వైద్య సేవలు అం దించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసు కుంటుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో గల తన పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలువురు పేదలు పలు ఆసుప త్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి తమ సిఫారసుతో ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణి చేశామన్నారు. అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదని, ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి పార్టీ నేతలు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండలం కూటమి ప్రభు త్వ నాయకులు తదితరులు ఉన్నారు.

## నేడు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం.

**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** సమగ్ర శిక్ష ఎన్టీఆర్ జిల్లాలో గురువారం దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్ష ఎన్టీఆర్ జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ నారాయణ, ఏ కొండూరు ఎం ఈఓ 1 రాజశేఖర్, ఎంఈఓ 2 కేశవరావు తెలిపారు. తిరువూరు నియోజక వర్గ పరిధిలో తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, ఏ కొండూరు. నాలుగు మండలాలకు ఏ కొండూరు మండలం ఖమ్మంపాడు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 0- 18 సం.లోపు దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు (మానసిక వైకల్యం, వినికిడి లోపం, దృష్టిలోపం, శారీరక వైకల్యం) ఉచిత ఉపకరణ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమనకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా వారి దగ్గర ఉన్న సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు,రేషన్ కార్డు, 3 పాస్పోర్టు సైజు ఫొటోస్ తో హాజరు అయ్యేవిధం గా నాలుగు మండలాల ఐఈఆర్పిలు సంబంధిత స్కూలు టీచర్స్ తో సమన్వ యం చేసుకొని తప్పనిసరిగా వంద శాతం హాజరయ్యే విధంగా బాధ్యత వ హించాలన్నారు. దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బాలికల విద్యకు అధిక ప్రాధాన్యత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఏపీ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయి. మరమ్మతులు, నూతన నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు ప్రభుత్వ చొరవతో ముందుకు సాగుతున్నాయి.ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, బాలికల విద్యకు రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు స్పష్టం చేశారు. మైలవరం పట్టణంలో పి.ఎం.ఏ.జె.ఏ.వై నుంచి మంజూరైన రూ.3కోట్ల నిధులతో నిర్మించనున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎంఏజేవై) పథకం కింద ఏపీకి కొత్తగా హాస్టళ్లను మంజూరు చేసిందన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సంఖ్యను మరింత పెంచడమే కాక, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఒక్కో భవనాన్ని రూ. 3 కోట్లతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. తగు నాణ్యత ప్రమాణాలు పాటించి దృఢంగా భవనాన్ని నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత కాల వ్యవధిలో భవనాన్ని పూర్తి చేయాలన్నారు. నూతన హాస్టళ్ల నిర్మాణం, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక అంశాలపై దృష్టి సారించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన జరుగుతున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు రూ.19.91కోట్లు జమ



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం నియోజకవర్గంలో అన్నదాతలకు రూ.19.91 కోట్ల రూపాయలు 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని రెండో విడత జమ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' పథకాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.ముందుగా పీఎం మోదీ, సీఎం చంద్రబాబు ప్రసంగాలను వర్చువల్ గా తిలకించారు. రైతన్నల ఆనందోత్సాహాల నడుమ పూర్తిగా పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. రైతులతో వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూఎన్డీఏ సర్కారు ఒక పక్క అభివృద్ధి చేస్తూనే... పేదలు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. నేడు పెట్టుబడి సాయం కింద ఒక్కో రైతుకు రూ.7 వేలు రెండో విడతగా అందజేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ కింద మైలవరం నియోజకవర్గంలో రూ.15.12 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 30,241 మంది రైతులకు లబ్ధి కలుగుతుంది.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్ యోజన కింద మైలవరం నియోజకవర్గంలో రూ.4.79 కోట్లు రైతుల ఖాతాలో జమ, దాదాపు 23,933 మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది.గత వైసీపీ ప్రభుత్వం కంటే మన కూటమి ప్రభుత్వం అదనంగా సాయం అందజేస్తోంది. రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోంది. ధాన్యం విక్రయించిన సొమ్ము కూడా 24 గంటల లోపే చెల్లిస్తోంది.సూపర్ సిక్స్ హామీలైన స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం, దీపం కింద మూడు ఉచిత సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచింది.అన్నదాత సుఖీభవ రెండో విడత కూడా ప్రభుత్వం అమలు చేసింది. దీనివల్ల రాష్ట్రంలో 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,135 కోట్ల లబ్ధి చేకూరుతుంది. రైతు సోదరుల తరపున ప్రధాని మోదీ కి, సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. సేంద్రియ వ్యవసాయంతో పాటు యాంత్రీకరణపై దృష్టి పెట్టాలి. డ్రోన్ టెక్నాలజీని కూడా సద్వినియోగం చేసుకోవాలి. పంటమార్పిడితో అత్యుత్తమ ఫలితాలు ఉంటాయి. రసాయనిక ఎరువులు తగ్గించాలి. సహజ పద్ధతిలో పంటలను సాగుచేయాలి.ఇందులో భాగస్వామ్యులైన రైతు సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. " అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల), వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆటలు ప్రాముఖ్యమే

ఘంటసాల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొడాలి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ అధికారి ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థినిలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు, వ్యాయామం ఎంతో అవసరమని, తద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ చదువుతోపాటు ఆటలు అలవరుచుకోవాలని వారు సూచించారు.

## మాతృత్వం ఒక వరం - అందుకు దత్తత మరో మార్గం



ఘంటశాల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఘంటశాల -1లో అంగన్వాడీ కేంద్రంలో దత్తత గుర్చి ఐసిడియస్ సూపర్వైజర్ టి. రమా నాగమణి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా పిల్లల్ని పెంచుకోవటం నేరమనీ, చట్ట విరుద్ధంగా పిల్లన్ని దత్తత ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి కూడా 3 సం. నుంచి 5 సం. శిక్ష పడుతుందనీ ఆమె తెలిపారు. అలా కాకుండా ఇప్పుడు ప్రభుత్వమే చట్టబద్ధంగా పిల్లలను దత్తత ఇవ్వటం జరుగుతు దన్నారు. దత్త త తీసుకునేవారు. missionvatsalya wed.gov.in తగిన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలనీ ఐసిడియస్ సూపర్వైజర్ రమానాగమణి అంగన్వాడీ కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.యస్.కె. నాగదీప్తి, రాజ్యలక్ష్మి, అంగాన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థీ పుస్తక పఠనం చేయాలి



ఘంటసాల, మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని వారి ఆలోచనలను పరిశోధన వైపు మల్చుకోవాలని కెవికె సమన్వయకర్త డాక్టర్ సుధారాణి సూచించారు. గ్రంథాలయంలో ప్రశాంతమైన వాతావరణంలో సమయాన్ని వెచ్చించుట వలన నైపుణ్యత, మేధస్సుకు దోహద పడుతుందన్నారు . గ్రంథాలయాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని, సమాచారాము, ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలు, ప్రభుత్వ పథకాలతో పాటు వినోద ప్రచురణలు ఉంటాయన్నారు. గ్రంథాలయాన్ని జ్ఞాన కేంద్రంగా భావించి సద్వినియోగ పరుచుకోవాలి ఆమె వివరించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా రేవతి, గ్రంథాలయ అధికారులు శరత్ కుమార్, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

### సామాజిక సమరసత కోసం

## స్వయంసేవకులు పనిచేయాలి



చల్లపల్లి, మేజర్ న్యూస్ : సమాజంలో సామాజిక సమరసత అవసరమనీ, స్వయం సేవకులు సమాజంలో మంచిపనులు చేస్తూ ఆదర్శంగా నిలవాలని సామాజిక సమరసతా వేదిక జాతీయ కన్వీనర్ కె.శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరువోలు బుచ్చిరాజు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ శతజయంతిని పురస్కరించుకుని చల్లపల్లి మండలం నడకుదురు ఉసిరివనంలో కార్తీ కవనసమారాధన, కుటుంబ సమ్మేళనం నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ వనసమారాధనలో పాల్గొన్నారు. ముఖ్యవక్తగా పాల్గొన్న శ్యాంప్రసాద్, ప్రముఖ కాలమిస్ట్ దుగ్గరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, హిందూ అంటే మతంగా చూసు బిన్నారనీ, హిందూ అంటే జాతి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతజయంతి పుస్తకాన్ని పరిచయం చేసే అవకాశం దక్కటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వనసమారాధనలో పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అవనిగడ్డ పర్యటన ముగించుకుని వనసమారాధనలో పాల్గొన్నారు. ప్రముఖులతో కలిసి భోజనం చేశారు. నాయకులను, కార్యకర్తలను కలుసుకున్నారు. దివిసీమ ఉప్పెన అనంతరం చేపట్టిన సహాయక చర్యల గురించి, ఆరు నెలలపాటు తాముచేసిన సేవల గురించి, దివిసీమ పునర్నిర్మాణానికి కృషిచేసిన మహనీయులు, స్వచ్ఛంద సంస్థల గురించి వివరించారు. బీజేపీ అధికార ప్రతినిధి చిరువోలు బుచ్చిరాజు అధ్యక్షతన జరిగిన సభలో సీనియర్ న్యాయవాది కామర్సు బాలసుబ్రహ్మణ్యం, బీజేపీ జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్మ ప్రసంగించగా, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ కోనేరు బలరాం, సహ సంఘ చాలక్ వై. శాయోజీరావు, పామర్రు ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, జన్ను జగదీష్తోపాటు జిల్లా ప్రముఖులు, చల్లపల్లి పరిసర మండలాల ముఖ్యులు, బీజేపీ, ఆర్ఎస్ఎస్, విహెచ్పి ప్రతినిధులు, స్థానికులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### శ్రీపృథ్వీశ్వరస్వామిని దర్శించుకున్న దత్తాత్రేయ

ప్రాచీన శైవక్షేత్రం నడకుదురు శ్రీపృథ్వీశ్వరస్వామిని మాజీ గవర్నరు బండారు దత్తాత్రేయ సం దర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసు, ఆలయ సమగ్ర అభివృద్ధి దాత మండవ రవీంద్ర, సర్పంచ్ గొరిపర్తి సురేష్, ఆలయ అర్చకులు దత్తాత్రేయను ఆలయ మర్యాదలతో సన్మానించారు. తహసీల్దార్ డి. వనజాక్షి, ఎస్ఐ కె.వై. దాస్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి



నాగాయలంక మేజర్ న్యూస్ : దివిసీమ రత్నం మండల వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలలో భాగముగా ఈరోజు షిరిడి సాయి బాబా దేవస్థాన సమీపంలోని ఆ మహానుభావుడి విగ్రహానికి నాగాయలంక మండల గ్రామ వాస్తవ్యులు మండలి. వెంకట కృష్ణారావు అభిమానులు నివాళులర్పించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించినారు. ఈ కార్యక్రమానికి నాగాయలంక మండల డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి వెంకట నాగ మల్లికార్జున్ రావు (చిన్నబాబు) మెండు. లక్ష్మణరావు బండ్రెడ్డి హరి మల్లికార్జున్ రేమాల.బాబురావు బావ దేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు తానంకి చంటి రేమాలవారిపాలెం ఉపసర్పంచ్ పేర్ల భీమేశ్వరరావు సబ్బా శివ నాగేశ్వరరావు మహిళలు పెద్దలు మండలి వెంకట క్రిష్ణారావు అభిమాన సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## రంగాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ : మండల పరిధిలో గల రంగాపురం గ్రామములో ధాన్యం కొనుగోలు కేంద్రమును తహసిల్దార్ జె. సుశీలదేవి, బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రైతులతో మాట్లాడుతూ, 24 గంటలలో ప్రభుత్వం నుండి రైతులుకు డబ్బు జమా అవుతుంది అని, రైతులు అందరూ రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించ వలసినదిగా రైతులకు అవగాహన కలిగించారు. రైతులు తమ ట్రాక్టర్లు కు జి.పి.ఎస్ అమర్చుకొని వడ్లు సకాలంలో మిల్లులు తరలించుటకు రెడీగా ఉంచుకోవాలని రైతులకు తెలిపారు,ఈ కార్యక్రమములో నాయకులు కుప్పిరెడ్డి రాంబాబు రెడ్డి,నరెడ్ల బాలకృష్ణ రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, ఏ.ఈ.ఓ. బిజిలి, పిఏసిఎస్ సెక్రెటరీ విజయ్,వి.ఆర్.ఓ.రమేష్ నాయక్, వి.ఏ.ఏ.భూపతి రైతులు, పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవం



చల్లపల్లి,మేజర్ న్యూస్: కార్తీక మాసం సందర్భంగా దేవాంగుల ఇలవేలుపు శ్రీరామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవం, ఊరేగింపు కార్యక్రమాలు చల్లపల్లి పడమరవీధిలో అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆలయంలో అర్చకులు బళ్ల విశ్వనాధం, బట్ట వెంకటేశ్వరరావుల నేతృత్వంలో బళ్లా వెంకటేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ఊయల సేవ నిర్వహిం చగా, బళ్ల రవితేజ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక వాహనంపై అమ్మవారి ఉత్సవమూర్తిని ఉంచి ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. ఊరేగింపులో దేవాంగ యువత నారసాల ప్రదర్శన ఆకట్టుకుం ది. అనంతరం వనసమారాధన నిర్వహించారు. బందరు, పెడన, కప్పలదొడ్డి, పోలవరం తదితర ప్రాంతాల నుంచి దేవాంగులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల్లో నివసిస్తున్న చల్లపల్లికి చెందిన దేవాం గులు తరలివచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పులి గంగా సుధాకరరావు, బళ్ల వెంకట నాగరమేష్, కమిటీ పెద్దలు పర్యవేక్షించారు.

## ఝాన్సీలక్ష్మీబాయి, ఇందిరాగాంధీలోని తెగువను స్ఫూర్తిగా తీసుకోవాలి

హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : మహిళల శక్తిసామర్థ్యాలు చాటే క్రమంలో ఝాన్సీలక్ష్మీబాయి, ఇందిరాగాంధీలోని తెగువను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ సర్పంచ్ చితలల వెంకట శివప్పారావు, డాక్టర్ వాహిని సూచించారు.బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలోని గ్రంథాలయాధికారి రహీం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఝాన్సీలక్ష్మీబాయి, ఇం దిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటాలకు నివాళులర్పించారు. మాతృదేశం కోసం ఝాన్సీలక్ష్మీబాయి చూపిన తెగువ, దేశాభ్యున్నతికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చూపిన నాయకత్వ లక్షణాలను ఈతరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి నూకల సత్యవతి, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ధనలక్ష్మి, నుంకర సాంబశివరాయల్, తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. వీరవల్లి గ్రామంలోని గ్రంథాలయాధికారి స్వర్ణలతాదేవి విద్యార్థులతో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. తదనంతరం 92 మంది విద్యార్థులకు రంగవల్లుల పోటీలు, వక్తృత్వ పోటీ లు నిర్వహించారు. హైస్కూల్ ఉపాధ్యాయులు జగతి, ఉదయశ్రీ తదితరులు పర్యవేక్షించారు.

# వైభవంగా ముక్తేశ్వరాలయంలో దశసహస్రదీపోత్సవం





**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** కార్తీకమాస మాసశివరాత్రి సందర్భంగా పెరికీడు గ్రామంలోని పంచాయతనక్షేత్రమైన శ్రీముక్తి కాంతా సమేత ముక్తేశ్వరస్వామి ఆలయంలో దశసహస్రదీపోత్సవం వైభవంగా నిర్వహించారు. పెరికీడులోని ముక్తేశ్వరస్వామివారికి అడుసుమిల్లి చైతన్యవాసు, రాజహంస దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీసేవలో పాల్గొన్నారు. అనం తరం భక్తుల ఓం నమశ్శివాయ.. నామస్మరణల మధ్య వేదమంత్రోచ్చారణ లతో మొదటి దీపం(ప్రాణదీపం) వెలిగించారు.దీపక్ నెక్సెన్ ఫీడ్స్ ఎండీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, అనురాధ దంపతులు సహకారంతో నిర్వహించిన దశసహస్ర దీపోత్సవంలో మహిళలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. కోలాటంతో స్వామివారిని పల్లకిలో మోసుకువచ్చారు.అర్చకులు సీతారామయ్య, శ్యామ్, మహేష్ ఆధ్వర్యంలో దాతలకు స్వామి వారి శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేసి వేదాశీర్వచనం పలికారు.దీపక్నెక్సెజెన్ డైరెక్టర్ కొల్లి రాజశేఖరరావు, జయలక్ష్మి దంపతులు, వంశీకృష్ణ, ప్రణీతి దంపతులు, తేజోమూర్తి, దుర్గాభవాని దంపతులు ముక్తేశ్వరస్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ దీపోత్సవ కార్యక్రమాన్ని చూసి తరించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.ముక్తి కాంత సమేత ముక్తేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు నందూరి శర్మ, నక్కా బాబు, శ్రీనివాసరావు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తి రాష్ట్రమంతటా వ్యాపించాలి

## రెడ్ క్రాస్ సంస్థ ద్వారా మరింతగా సేవలందించాలి

## ఐఆర్సీఎస్ ఏపీ చైర్మన్ వై.డి.రామారావు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్ఫూర్తివంతంగా సాగుతున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం అభినందనీయమనీ, స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తి రాష్ట్రమంతటా వ్యాపించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆం ధ్రప్రదేశ్ ఛైర్మన్ వై.డి. రామారావు అన్నారు. ఐఆర్సీఎస్ ఎన్టీఆర్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ జి.సమరంతో కలిసి బుధవారం చల్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. కృష్ణాజిల్లా ఐఆర్సీఎస్ ఛైర్మన్, స్వచ్ఛ చల్లపల్లి రథసారధి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ వారికి స్వాగతం పలికారు. డిఆర్కె నివాసంలో స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమ ప్రస్థానాన్ని పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తిలకించారు. గ్రామంలో సుందరీకరించిన పలు ప్రదేశాలను, బజారులను, స్వాగత ద్వారాలను చూశారు. ఈ సందర్భంగా వైడి. రామారావు మాట్లాడుతూ, డాక్టర్ డిఆర్కె.ప్రసాద్ – డాక్టర్ పద్మావతి దంపతుల నేతృత్వంలో 11 సంవత్సరాల స్వచ్ఛ చల్లపల్లి ప్రస్థానాన్ని, స్వచ్ఛ కార్యకర్తల సేవాభావాన్ని అభినందించారు. స్వచ్ఛచల్లపల్లి స్ఫూర్తి అందరిలోనూ రావాలని ఆకాంక్షిం చారు. కృష్ణాజిల్లాలో రెడ్ క్రాస్ సేవల గురించి, సబ్ బ్రాంచ్ల ఏర్పాటు తదితర విషయాలపై ఐఆర్ సీఎస్ ఛైర్మన్ డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ చర్చించారు. ఐఆర్సీఎస్ ద్వారా మరింతగా సేవలందించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ సమరంలను డిఆర్కె – పద్మావతి దంపతులు, ఎంసీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఐఆర్ సీఎస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వరరావు, నడకుదురు లీలా బ్రహ్మేంద్ర, మాజీ వైస్చైర్మన్ డాక్టర్ వంగర శేషగిరిరావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు ఆకురాతి హరిప్రసాద్, పెనుమూడి శ్రీనివాసరావు, గరికపాటి హరిప్రసాద్, కోడూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం విక్రయాలు చేస్తున్న రైతులతో ముచ్చటించిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్ సాయిదుర్గా నగర్ సమీప బైపాస్ రోడ్లో వరి కోతలు కోసి ధాన్యం విక్రయిస్తున్న రైతులతో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కొద్దిసేపు ముచ్చటించారు. ఆ రహదారిలో వెళుతున్న ఎమ్మెల్యే రైతుల చూసి అక్కడ ఆగి ధాన్యం రాశులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. మీరు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ధాన్యంను ఆరబెట్టి తేమశాతం తగ్గించుకుంటే మంచి గిట్టుబాటు ధర వస్తుందని సూచించారు. రైతులతో పాటు ధాన్యాన్ని గోనె సంచుల్లో నింపి రైతులను ఉత్తేజపరిచారు. ధాన్యం కొనుగోలు, తేమశాతం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే రైతు సేవ కేంద్రంను సంప్రదించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**గన్నవరం (ఉంగుటూరు), నవంబర్ 19, మేజర్ న్యూస్ :** ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండి వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం మధ్యాహ్నం ఉంగుటూరు మండలంలోని ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం పథకం పరిశీలించారు. పాఠశాలలోని మెనూ పరిశీలించి, ఆ ప్రకారమే విద్యార్థులకు భోజనం పెడుతున్నారా అని పాఠశాల యాజమాన్యాన్ని ఆరా తీయగా, మెనూ ప్రకారమే ఆహారం సిద్ధం చేసి పెడుతున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే పాఠ్య పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని, అదే జ్ఞానానికి పునాది అని సూచించారు. మార్కులు కోసం చదివే చదువులకన్నా భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలు చేసే జ్ఞానం కోసం పాటుపడాలన్నారు. పాఠ్యపుస్తకాల్లో చదివిన అంశాలు సొంతగా రాయటం అలవాటు చేసుకోవాలని, అదేవిధంగా తోటి విద్యార్థులతో చర్చించడం ద్వారా సబ్జెక్టు ఎక్కువకాలం గుర్తుండేందుకు అవకాశం ఉంటుందన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఏ వృత్తిలోనైనా కీలక పాత్ర పోషిస్తాయని, ఈ నేపథ్యంలో మౌఖిక (ఓరల్), వ్రాతపూర్వక(రిటెన్) కమ్యూనికేషన్ లను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జీవితంలో ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, అటువంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలన్నారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనిత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.




## శబరిమల మార్గంలో నెట్వర్క్ను మెరుగుపరిచిన 'వి'

**విజయవాడ మేజర్ న్యూస్ :** శబరిమలలో అతిపెద్ద వార్షిక తీర్థయాత్రల్లో ఒకదానికి కేరళ సిద్ధమవుతుండగా, రాష్ట్ర పోలీసులు, కేరళలోని అతిపెద్ద టెలికాం ఆపరేటర్ అయిన వి, సౌకర్యవంతమైన, సురక్షితమైన తీర్థయాత్రను నిర్ధారించడానికి మరోసారి చేతులు కలిపాయి. సన్నిధానం, పంపా, నీలక్కల్ వ్యాప్తంగా తమ కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా యాత్రికులు శబరిమల మార్గంలో కనెక్ట్ అయి ఉండేలా చూసుకోవడానికి వి తన నెట్వర్క్ను బలోపేతం చేసింది. పతనంతిట్ట జిల్లాలో 13 కొత్త సైట్లను జోడించింది. గణపతి కోవిల్, నడపంతల్, పరిపాలన కార్యాలయాలు, పంపా–సన్నిధానం ట్రెక్కింగ్ మార్గం, నీలక్కల్ పార్కింగ్, బస్ స్టాండ్ వద్ద కనెక్టివిటీని గణనీయంగా బలోపేతం చేశారు. దీనివల్ల భక్తులు తమ కుటుంబాలతో మాట్లాడుతూ ఉండటానికి, సమాచారాన్ని పొందటానికి, వారి ఆధ్యాత్మిక అనుభవాలను సౌకర్యవంతంగా పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. గత సంవత్సరం నిర్వహించిన వి సురక్ష కార్యక్రమానికి సానుకూల స్పందన వచ్చిన తరువాత, వి మరోసారి కేరళ పోలీసులతో భాగస్వామ్యం కుదుర్చుకుని, పిల్లలకు క్యుఆర్ –కోడెడ్ భద్రతా మణికట్టు బ్యాండ్లను అందించనుంది. ప్రతి మణికట్టు బ్యాండ్ సంరక్షకుడి కాంటాక్ట్ నంబర్కు అనుసంధానించబడి ఉంటుంది. తప్పిపోయిన పిల్లలను వారి కుటుంబాలతో త్వరగా తిరిగి కలపడానికి పోలీసులకు సహాయపడుతుంది.

## రంగవల్లుల ముగ్గులు, దేశభక్తి గీతాల మెహందీ డిజైన్స్ పోటీలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ,, జిల్లా కేంద్ర గ్రంథాలయములో జరుగుతున్న 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా రంగవల్లుల ముగ్గుల పోటీలు బాలికలకు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో 50 మంది వరకు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో విజేతలకు డిప్యూటీ లైబ్రేరియన్ బీరం. వెంకటరమణ, అభినందనలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులకు సినీ భక్తి గీతాలు జాతీయ గీతాలు పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వినూత్నంగా, బాలికలకు చేతిపై మెహందీ డిజైన్స్ గోరింటాకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 70 మంది బాలికలు పాల్గొన్నారు. విజేతలను అభినందిస్తూ న్యాయ నిర్ణయతలకు చిరు సత్కారం చేశారు. డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ మాట్లాడుతూ నిర్వహించిన అన్ని పోటీల విజేతలు వివరాలు గ్రంథాలయంలో నోటీస్ బోర్డులో ఉంచామని,, స్కూల్స్కు తెలియజేస్తామని, రేపు సాయంత్రం జరిగే ముగింపు సభలో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని బాలబాలికలు, తల్లిదండ్రులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాఠకులు, బాల, బాలికలు విరివిగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆహ్లాద వాతావరణంలో ఈ పోటీలు నిర్వహించారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999